కేసీఆర్‌ను కలిసిన హత్నూర ఎంపీపీ

హత్నూర, జూన్ 26: హత్నూర మండల ఎంపీపీ వావిలాల నర్సింహులుతోపాటు పలువురు బీఆర్ఎస్ నాయకులు బుధవారం మాజీ సీఎం కేసీఆర్‌ను కలిశారు. నర్సాపూర్ ఎమ్మెల్యే సునీతాలక్ష్మారెడ్డి ఆధ్వర్యంలో మండలంలోని ఎంపీటీసీలు, మాజీ సర్పంచ్‌లు, బీఆర్ఎస్ నాయకులు ఎర్రవల్లి ఫాంహౌస్‌లో మాజీ సీఎం కేసీఆర్‌ను కలిసి పార్టీ పటిష్టతకు పాటుపడనున్నట్లు తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తున్న అరాచకాలను ఎప్పటికప్పుడు ఎండగట్టాలని బీఆర్ఎస్ నాయకులకు ఉద్యమం కొత్తేమి కాదని కార్యకర్తలకు ధైర్యం చెప్పారు.

మాజీ సీఎం కేసీఆర్‌తో హత్నూర ఎంపీపీ వావిలాల నర్సింహులు, నాయకులు

కానిస్టేబుల్ కుటుంబానికి ఆర్థికసాయం

బాధిత కుటుంబానికి ఆర్థికసాయం అందజేస్తున్న ఎస్పీ చెన్నూరి రూపేశ్

సంగారెడ్డి, జూన్ 26: అనారోగ్యంతో మే నెలలో మృతిచెందిన ఏఆర్ కానిస్టేబుల్ యాదగిరి కుటుంబానికి తోటి సిబ్బంది బాసటగా నిలిచారు. రూ.2లక్షలను ఎస్పీ చెన్నూరి రూపేశ్ చేతుల మీదుగా అందజేశారు. బుధవారం ఎస్పీ కార్యాలయంలో 2013లో ఏఆర్ కానిస్టేబుల్‌గా విధుల్లో చేరి అనారోగ్యం బారిన పడి మృతిచెందిన కానిస్టేబుల్‌కు సంతాపం తెలిపారు. అతను లేని లోటును తీర్చలేమని, కుటుంబ సభ్యులు భార్య శ్రీవద్య, కుమారుడు హర్షిత్‌లకు రూ.2,16,324లను ఎస్పీ ద్వారా అందజేశారు.

చెక్కులు బీఆర్ఎస్ సర్కార్ ఇచ్చినవే..

మాట్లాడుతున్న మాజీ ఎమ్మెల్యే భూపాల్‌రెడ్డి

మాజీ ఎమ్మెల్యే భూపాల్‌రెడ్డి

నారాయణఖేడ్, జూన్ 26: కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన తర్వాత ఒక్క సీఎంఆర్ఎఫ్ చెక్కు కూడా మంజూరు కాలేదని, కేసీఆర్ ప్రభుత్వ హయాంలోనే మంజూరైన చెక్కులను ప్రస్తుత ఎమ్మెల్యేలు అందజేశారని, వాటిని వెంటనే లబ్ధిదారులకు పంపిణీ చేయాలని నారాయణఖేడ్ మాజీ ఎమ్మెల్యే మహారెడ్డి భూపాల్‌రెడ్డి కోరారు. నారాయణఖేడ్ నియోజకవర్గంలో తన సిఫార్సుతో సుమారు 1,200ల దరఖాస్తులు సమర్పించగా వాటికి సంబంధించిన చెక్కులు మంజూరైనప్పటికీ ఎన్నికల కోడ్ కారణంతో పంపిణీ చేయలేకపోయామన్నారు. ఎన్నికల తర్వాత ఏర్పడిన కాంగ్రెస్ ప్రభుత్వం వాటిలో కొన్నింటిని లబ్ధిదారులకు నేరుగా పంపించగా మిగతావి ఎమ్మెల్యేకు పంపించారన్నారు. బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో సీఎంఆర్ఎఫ్ చెక్కుల కోసం దరఖాస్తు చేసుకున్న లబ్ధిదారులు ప్రస్తుత ఎమ్మెల్యే వద్దకు వెళ్లి చెక్కులు తీసుకోవాలని సూచించారు. తమ ప్రభుత్వ హయాంలో మంజూరైన చెక్కులను పంపిణీ చేయడం, తమ ప్రభుత్వ హయాంలో చేపట్టిన పనులనే ప్రారంభించడం తప్ప ప్రస్తుత కాంగ్రెస్ చేసిందేమిలేదని ఎద్దేవా చేశారు.

విధులు నిర్వహిస్తూ కుప్పకూలిన కార్మికుడు

హత్నూర, జూన్ 26: విధులు నిర్వహిస్తూ కార్మికుడు మృతిచెందిన ఘటన హత్నూర మండలం గుండ్లమాచునూర్ శివారులోని ఎపిటోరియా యూనిట్-3పరిశ్రమలో బుధవారం తెల్లవారుజామున చోటుచేసుకుంది. స్థానికులు, హత్నూర ఎస్ఐ సుభాష్ తెలిపిన వివరాల ప్రకారం సూర్యపేట జిల్లా రామన్నగూడెం గ్రామానికి చెందిన గడిశాల కిరణ్(37) ఏండ్లుగా పరిశ్రమలో పర్మినెంట్ ఉద్యోగిగా విధులు నిర్వహిస్తున్నాడు. రోజు మాదిరిగానే మంగళవారం రాత్రి షిఫ్టులో విధులకు హాజరైన కిరణ్ బుధవారం తెల్లవారుజామున పరిశ్రమలో ఒక్కసారిగా కుప్పకూలిపోయాడు. కొద్దిసేపటి తరువాత తోటి కార్మికులు గమనించి యాజమాన్యం దృష్టికి తీసుకుపోవడంతో చికిత్స నిమిత్తం సంగారెడ్డి సమీపంలోని దవాఖానకు తీసుకుపోగా అప్పటికే మృతిచెందినట్లు వైద్యులు తెలిపారు. అక్కడినుంచి మృతదేహాన్ని సంగారెడ్డి ప్రభుత్వ దవాఖాన తరలించారు. విషయం తెలుసుకున్న మృతుడి కుటుంబీకులు సంగారెడ్డి చేరుకొని పరిశ్రమలో రసాయన పదార్థాల ఘాటుకు మృతిచెంది ఉంటాడని ఆరోపిస్తూ నష్ట పరిహారం కోసం దవాఖాన వద్ద పరిశ్రమ ప్రతినిధులతో వాగ్వాదానికి దిగారు. మృతుడికి తల్లిదండ్రులతోపాటు భార్య అర్చన, ఇద్దరు కూతుళ్లు ఉన్నారు. కుటుంబీకుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు జరుపుతున్నట్లు ఎస్ఐ సుభాష్ తెలిపారు.

రూ.కోటి పరిహారం ఇవ్వాలి

సంగారెడ్డి కలెక్టరేట్, జూన్ 26: మృతిచెందిన కార్మికుడి కుటుంబానికి రూ.కోటి నష్టపరిహారం ఇవ్వాల్సిందేనని సీపీఏం జిల్లా నాయకులు డిమాండ్ చేశారు. హత్నూర మండలం గుండ్లమాచునూర్‌లోని అరబిందో యూనిట్ 9లో మృతి చెందిన కార్మికున్ని బుధవారం పోస్ట్‌మార్టం నిమిత్తం సంగారెడ్డి జిల్లా కేంద్ర ప్రభుత్వ దవాఖానకు తరలించారు. ఈ సందర్భంగా సీపీఏం జిల్లా కార్యదర్శి మాణిక్యం, సీఐటీయూ జిల్లా సహాయ కార్యదర్శి యాదగిరి దవాఖాన ఎదుట ఆందోళన చేపట్టారు.

సమయపాలన పాటించాలి

నారాయణఖేడ్, జూన్ 26: ఎమ్మెల్యే పట్లోళ్ల సంజీవ్‌రెడ్డి బుధవారం నారాయణఖేడ్ ఏరియా దవాఖానను ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ వైద్యులు, సిబ్బంది విధులకు సక్రమంగా హాజరు కావడం లేదని, రోగులకు సరైన రీతిలో సేవలందించడం లేదని, పరిశుభ్రత పాటించడం లేదనే విషయం తన దృష్టికి వచ్చిందన్నారు. వైద్యులు సమయపాలన పాటించాలని, దవాఖానను పరిశుభ్రంగా ఉంచాలని, వైద్యసిబ్బంది రోగులకు సేవలందించాలని ఆదేశించారు. రోగులను ఇబ్బందులకు గురిచేస్తే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. తాను మరోసారి దవాఖానను సందర్శించే వరకు లోటుపాట్లను సవరించుకోవాలని సిబ్బందికి సూచించారు.

ఎరువుల యాజమాన్యంపై అవగాహన

కల్హేర్, జూన్ 26: పంటలకు మోతాదుకు మించి రసాయన ఎరువులను వినియోగించ కూడదని ఏడీఏ నూతన్‌కుమార్ రైతులకు సూచించారు. బుధవారం మండలంలోని ఫతేపూర్ శివారులో సాగు చేస్తున్న పంటలను ఏఈవో సతీశ్‌కుమార్ ఆన్‌లైన్‌లో నమోదు చేస్తున్న ప్రకియను ఏడీఏ పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వరి నారు మడి, పత్తి పంట కలుపు నివారణ, ఎరువుల యాజమాన్యంపై అవగాహన కల్పించారు. పంటలు సాగు చేస్తున్న ప్రతి రైతు ఆన్‌లైన్ తప్పనిసరిగా నమోదు చేయించుకోవాలని సూచించారు. కార్యక్రమంలో ఏఈవో సతీశ్ ఉన్నారు.

అనుమానాస్పద స్థితిలో యువకుడి మృతి

నితిన్‌కుమార్(ఫైల్)

అమీన్‌పూర్, జూన్ 26: ఓ యువకుడు అనుమానాస్పద స్థితిలో మృతి చెందిన ఘటన అమీన్‌పూర్ పోలీస్‌స్టేషన్ పరిధిలో బుధవారం చోటుచేసుకుంది. స్థానికుల కథనం ప్రకారం.. మియాపూర్ పరిధిలోని పోగుల ఆగయ్య కాలనీకి చెందిన నితిన్‌కుమార్(30) కొంతమంది స్నేహితులతో ఆదివారం మున్సిపాలిటీ పరిధిలోని హెచ్‌ఎంటీ పాంచ జన్య కాలనీలలో ఖాళీగా ఉన్న లేబొటల్‌లో మద్యం సేవించాడు. ఇలా నిత్య కృత్యంగా జరిగేది. అలా వెళ్లిన నితిన్ తిరిగి ఇంటికి రాకపోయేసరికి సోమవారం ఆందోళన చెందిన కుటుంబ సభ్యులు మియాపూర్ పోలీస్‌స్టేషన్లో ఫిర్యాదు చేశారు. పోలీసులు మిస్సింగ్ కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. ఆరోజు నితిన్‌కుమార్‌తో కలిసి ఉన్న స్నేహితులను పోలీసులు విచారించడంతో ట్యాంక్‌లో పడి మృతి చెందినట్లు తెలిపారు. దీంతో పోలీసులు పాంచజన్య కాలనీలోని నీటి ట్యాంకులు పరిశీలించి నితిన్ మృతదేహాన్ని బయటకు తీశారు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం పటాన్‌చెరు ప్రభుత్వ దావాఖానకు తరలించారు. హత్య కోణంలో దర్యాప్తు చేపట్టి 15 మంది స్నేహితులను అదుపులోకి తీసుకొని విచారిస్తున్నారు.

‘తారా’లో కొత్త కోర్సులు

- కోర్సు పూర్తయితే మెండుగా ఉద్యోగావకాశాలు
- డిగ్రీ చదువుతూనే ప్రతి నెలా స్టైఫండ్ పొందే అవకాశం
- జూలై 2వరకు మూడో దశ ‘దోస్త్’ రిజిస్ట్రేషన్లు

సంగారెడ్డి కలెక్టరేట్, జూన్ 26: మారుతున్న కాలానికి అనుగుణంగా డిగ్రీ విద్యలో కొత్త కోర్సులను ప్రవేశ పెట్టింది కళాశాల ఉన్నత విద్యా శాఖ. డిగ్రీ చేస్తూనే ప్రతి నెలా స్టైఫండ్ పొందే అవకాశంతోపాటు డిగ్రీ పూర్తవుతూనే అదే కంపనీలలో ఉద్యోగం చేసే చాన్స్ పొందడం ఈ కోర్సుల ప్రత్యేకత. రాష్ట్ర ఉన్నత విద్యాశాఖ డిగ్రీలో భాగంగా బీఎస్సీలో క్వాలిటీ కంట్రోల్, బీబీఏలో రిటైల్ ఆపరేషన్స్ కోర్సులను తీసుకొచ్చింది. ఈ నూతన కోర్సుల్లో ప్రవేశం కల్పించేందుకు సంగారెడ్డిలోని తారా ప్రభుత్వ అటానమస్ కళాశాలకు ఉన్నత విద్యాశాఖ అనుమతి ఇచ్చింది. సంగారెడ్డి, మెదక్ జిల్లాలోని విద్యార్థులకు తారా కళాశాలలో ఈ నూతన కోర్సులను చదువుకునేందుకు అవకాశం ఏర్పడింది. 2024-25 విద్యా సంవత్సరానికి సంబంధించి ఈ నెల 19న ప్రారంభమైన మూడో దశ ‘దోస్త్’ రిజిస్ట్రేషన్ల ప్రక్రియ జూలై 2వ తేదీ వరకు కొనసాగనున్నది. వెబ్ ఆప్షన్ల ప్రక్రియ జూలై 3 వరకు కొనసాగనున్నది. సంగారెడ్డి, మెదక్ జిల్లాలో ఇంటర్ పూర్తి చేసిన విద్యార్థులు నూతన కోర్సుల్లో చేరి అవకాశాలను అందిపుచ్చుకోవాలని తారా కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ కేఎస్ఎస్ రత్నప్రసాద్ కోరారు.

బీఎస్సీ క్వాలిటీ కంట్రోల్ ప్రత్యేకత

ఇప్పటికే దేశంలో ఫార్మా రంగానికి ఉన్న ప్రత్యేకత అందరికీ తెలిసిందే. ఫార్మా రంగంలో దాదాపు 2 లక్షల మంది ప్రత్యక్షంగా, ఐదు లక్షల మంది పరోక్షంగా ఆదారపడి ఉన్నారు. మరో నాలుగైదేళ్లలో ఫార్మా రంగానికి మరింత డిమాండ్ రానున్నందున విద్యార్థులు డిగ్రీ, పీజీ స్థాయిలో కెమిస్ట్రీని ఒక అంశంగా ఎంచుకుంటే వారికి తిరుగులేదంటున్నారు తారా కళాశాల రసాయన శాస్త్ర విభాగాధిపతి డాక్టర్ అభిజిత్. ఫార్మాస్యూటికల్ క్వాలిటీ కంట్రోల్ డిపార్ట్‌మెంట్ (నాణ్యత నియంత్రణ విభాగం) ముఖ్యమైన పని ఔషధాల నాణ్యతను గుర్తించడం. ఈ కోర్సు అప్రెంటిషిప్ విధానంలో కళాశాల, ఫార్మా రంగం సంయుక్త ఆధ్వర్యంలో కొనసాగుతుంది. ఈ కోర్సులో ఒక సెమిస్టర్‌లో ఉపకార వేతన ఆధారిత అప్రెంటిషిప్‌ను విద్యార్థులకు కల్పిస్తారు. దీంతో విద్యార్థులు ఎక్స్‌పీరియన్స్‌తో పాటు ఫార్మా రంగంలో నూతన ఒరవడికలను నేర్చుకుంటారు. ప్రతి నెలా రూ.10 వేల వరకు స్టైఫండ్ పొందే అవకాశం ఉంటుంది. ఈ కోర్సులో భాగంగా ప్రతి సెమిస్టర్‌లో ఇండస్ట్రియల్ విజిట్ నిర్వహిస్తారు. ఆన్‌లైన్ ప్రాక్టికల్స్ కూడా నిర్వహిస్తారు. ఈ కోర్సు బోధించే అధ్యాపకులకు ఇప్పటికే ప్రత్యేక శిక్షణ కూడా ఇచ్చారు. తారా ప్రభుత్వ కళాశాలలో ప్రవేశ పెట్టిన నూతన కోర్సు బీఎస్సీ క్వాలిటీ కంట్రోల్‌లో 60 సీట్లు కేటాయించారు.

బీబీఏ రిటైల్ ఆపరేషన్స్

కామర్స్‌పై ఆసక్తిగల విద్యార్థుల కోసం బీబీఏ రిటైల్ ఆపరేషన్స్ నూతన కోర్సును ఉన్నత విద్యాశాఖ అందుబాటులోకి తీసుకొచ్చింది. సాధారణ డిగ్రీ కోర్సులకు ప్రత్యేకంగా ఈ కోర్సును అందుబాటులోకి తీసుకొచ్చారు. ఈ కోర్సుతోనూ విద్యార్థులకు మెరుగైన ఉద్యోగావకాశాలు ఉన్నాయి. డిగ్రీ చేస్తూనే ఇండస్ట్రియల్ విజిట్ ఉంటుంది. వారు విజిట్ చేసే కంపనీలో ప్రతి నెలా దాదాపు రూ.10 వేల నుంచి రూ.15వేల వరకు స్టైఫండ్ కూడా అందిస్తారు. బీబీఏ రిటైల్ ఆపరేషన్స్ కోర్సు పూర్తి చేసుకున్న విద్యార్థులకు అనేక ఉపాధి అవకాశాలున్నాయి. తారా ప్రభుత్వ కళాశాలలో బీబీఏ రిటైల్ ఆపరేషన్స్ కోర్సులో 60 సీట్లు కేటాయించారు.

సద్వినియోగం చేసుకోవాలి

న్యాక్ ఏ ప్లస్ గ్రేడ్ సాధించిన తార కళాశాలలో నూతన కోర్సులు నిర్వహించేందుకు రాష్ట్ర ఉన్నత విద్యాశాఖ అనుమతినిచ్చింది. క్వాలిటీ కంట్రోల్ (ఫార్మా), బీబీఏ రిటైల్ ఆపరేషన్స్ నూతన కోర్సులతోపాటు బీఎస్‌ఏ, బీబీఏ జనరల్, బీకాం కంప్యూటర్ అప్లికేషన్స్, బీఎస్సీ కంప్యూటర్ సైన్స్, బీఎస్సీ ఫిజికల్ సైన్స్, లైఫ్ సైన్స్, బీఏలో వివిధ రకాల కోర్సులు ఉన్నాయి. అనుభవము ఉన్న అధ్యాపకులున్నారు. ఆధునిక కంప్యూటర్, రసాయన ల్యాబ్‌లతోపాటు లైబ్రరీ, జిమ్ వంటి అనేక సౌకర్యాలు కళాశాలలో అందుబాటులో ఉన్నాయి. ఎన్‌సీసీ, ఎన్ఎస్ఎస్ ద్వారా జాతీయ అంతర్జాతీయ స్థాయిలో విద్యార్థులు గుర్తింపు పొందే అవకాశం ఉన్నది. సంగారెడ్డి, మెదక్ జిల్లాలోని విద్యార్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలి. డోస్త్ మూడో దశ ప్రవేశాల్లో మొదటి ప్రాధాన్యత కింద తారా కళాశాలలోని ఈ కోర్సులను ఎంపిక చేసుకొని భవిష్యత్‌కు బంగారు బాటలు వేసుకోవాలి. వివరాలకు 99899 42298, 94410 69020 నంబర్లలో సంప్రదించాలి.

- డాక్టర్ కేఎస్ఎస్ రత్నప్రసాద్, ప్రిన్సిపాల్, తారా ప్రభుత్వ డిగ్రీ కళాశాల

మెరుగైన వైద్యసేవలు అందించాలి

జహీరాబాద్ ఏరియా దవాఖానలో రోగులతో మాట్లాడుతున్న కలెక్టర్ వల్లూరు క్రాంతి

కలెక్టర్ వల్లూరు క్రాంతి

కోహీర్, జూన్ 26: దవాఖానకు వచ్చే రోగులకు మెరుగైన వైద్యసేవలు అందించాలని కలెక్టర్ వల్లూరు క్రాంతి వైద్యాధికారులను ఆదేశించారు. బుధవారం జహీరాబాద్ పట్టణంలోని ఏరియా దవాఖానను కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ వైద్యసిబ్బంది సమయపాలన పాటించాలని, రోగులకు మెరుగైన వైద్యం అందించాలన్నారు. వైద్య సిబ్బంది సేవలపై రోగులతో మాట్లాడారు. వైద్య సేవలు సక్రమంగా అందుతున్నాయా, లేవా? అంటూ వివరాలు అడిగి తెలుసుకున్నారు. స్కానింగ్, రక్త పరీక్షల కోసం బయట దవాఖానలకు పంపకూడదన్నారు. ఇక్కడ ప్రైవేటు అంబులెన్సులు ఎందుకున్నాయని ప్రశ్నించారు. అనంతరం వైద్య సిబ్బంది హాజరు రికార్డులను పరిశీలించారు. అనుమతి ఉంటేనే సెలవు తీసుకోవాలని సూచించారు. అనుమతి లేకుండా వెళ్తే చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. కార్యక్రమంలో సూపరింటెండెంట్ శ్రీధర్, వైద్యసిబ్బంది ఉన్నారు.

వ్యవసాయ భూ సర్వే పక్కాగా చేయాలి

భూ సర్వేపై అవగాహన కల్పిస్తున్న అధికారులు

కంది, జూన్ 26: వ్యవసాయ భూముల సర్వేను పక్కాగా నిర్వహించాలని ఎంపీఓ మహేందర్‌రెడ్డి పంచాయతీ కార్యదర్శులకు సూచించారు. వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించనున్న వ్యవసాయ భూముల సర్వేకు సంబంధించి బుధవారం కంది ఎంపీడీఓ కార్యాలయంలో ప్రత్యేక సమావేశం నిర్వహించారు. భూ సర్వేకు సంబంధించిన మొబైల్ యాప్ నిర్వహణపై పంచాయతీ కార్యదర్శులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఎంపీఓ మాట్లాడుతూ మొబైల్ యాప్‌ను డౌన్‌లోడ్ చేసుకొని కేటాయించిన గ్రామాల్లో భూ సర్వేను పకడ్బందీగా నిర్వహించాలని కార్యదర్శులకు సూచించారు. గ్రామాల్లో మొక్కలు నాటేందుకు తగిన ఏర్పాట్లు చేయాలన్నారు. మిషన్ భగీరథ, ఉపాధి హామీ పనుల పనితీరుపై పలు సూచనలు చేశారు. కార్యక్రమంలో సూపరింటెండెంట్ వేణుగోపాల్, వ్యవసాయ శాఖ అధికారి ప్రసాద్, ఏఈఓలు, పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.

కబ్జా నుంచి చెరువును కాపాడండి

కబ్జా గురించి మంత్రి దామోదరకు వివరిస్తున్న ఎంపీటీసీ, నాయకులు

కోహీర్, జూన్ 26: తమ గ్రామ శివారులోని చెరువు కబ్జా కాకుండా చూడాలని ఎంపీటీసీ మల్లన్నపాటిల్, నాయకుడు సుధీర్‌కుమార్, తదితరులు మంత్రి దామోదర రాజనర్సింహకు విన్నవించారు. బుధవారం చింతల్‌ఘాట్ శివారులోని గుండం చెరువు వద్ద మంత్రిని కలిసి చెరువు గురించి వివరించారు. చెరువును కబ్జా చేసేందుకు కిర్రి పరిశ్రమ ప్రయత్నిస్తున్నదని మంత్రికి చెప్పారు. కబ్జాకు గురి కాకుండా చూడాలన్నారు. స్పందించిన మంత్రి తనకు లిఖిత పూర్వకంగా వినతిపత్రం అందించాలని సూచించారు. సమస్య పరిష్కారానికి జిల్లా ఉన్నతాధికారుల దృష్టికి తీసుకువెళ్తానని హామీ ఇచ్చారు.

చెరువు హద్దుల పరిశీలన

చింతల్‌ఘాట్ గుండం చెరువును నీటిపారుదల, రెవెన్యూ శాఖల ఆధ్వర్యంలో బుధవారం పరిశీలించారు. గతంలో రెండు శాఖల అధికారులు కలిసి సంయుక్తంగా నిర్వహించిన సర్వే ప్రకారంగా ఏర్పాటు చేసిన హద్దులను మరోసారి తనిఖీ చేశారు. కార్యక్రమంలో నీటిపారుదల శాఖ ఏఈ రవీందర్, వర్క్ ఇన్‌స్పెక్టర్ ప్రసాద్, సర్వేయర్ బాలరాజు, కంపెనీ ప్రతినిధులు పాల్గొన్నారు.

రసాయన వ్యర్థాలను రానీయొద్దు

ఖాజీపల్లి పారిశ్రామికవాడలోని సంపు వద్ద జేఏసీ నాయకులు

జిన్నారం, జూన్ 26: లోతట్టు ప్రాంతానికి రసాయన వ్యర్థాలు రాకుండా నియంత్రించాలని ఖాజీపల్లి కాలుష్య పోరాట సమితి జేఏసీ నాయకులు డిమాండ్ చేశారు. బుధవారం ఖాజీ చెరువు, బాధంకుంట, ధర్మిచెరువు, గండిగూడెం చెరువులను న్యాయవాది, పర్యావరణవేత్త దండే రమాకాంత్ ఆధ్వర్యంలో జేఏసీ నాయకులు పరిశీలించారు. ఐడీఏ ఖాజీపల్లి పరిశ్రమల రసాయన వ్యర్థాలు కలిసిన చెరువు, కుంటల పరిస్థితిని పరిశీలించి శాంపిల్స్ సేకరించారు. ఖాజీపల్లి పారిశ్రామికవాడలో నిర్మించిన సంపును సందర్శించారు. గడ్డపోతారం, ఖాజీపల్లి పారిశ్రామికవాడలో పరిశ్రమల నుంచి వచ్చే రసాయన వ్యర్థాల నిల్వకు ఉన్న సంపు చిన్నగా ఉన్నదని, అది నిండి కిందికి పారేందుకు ఒక వైపు తెరిచి ఉందన్నారు. సంపు సామర్థ్యం చాలా తక్కువగా ఉందని, పెద్దగా నిర్మించాలన్నారు. సంపుకు ఒకవైపు తెరిచి ఉన్న చోట నుంచి రసాయన వ్యర్థాలు ఖాజీపల్లి చెరువు, కుంటల్లోకి వస్తున్నాయని, దానిని మూసేయాలని పీసీబీ అధికారులను కోరారు.

మాదక ద్రవ్యాల జోలికి పోవద్దు

జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి రమేశ్

సంగారెడ్డి కలెక్టరేట్: సమావేశంలో మాట్లాడుతున్న జిల్లా జడ్జి రమేశ్

కల్హేర్: విద్యార్థులతో నిర్వహించిన ర్యాలీలో పాల్గొన్న ఎస్ఐ వెంకటేశం, పోలీసులు

అందోల్: జోగిపేటలో మాదక ద్రవ్యాలపై పోలీసుల అవగాహన ర్యాలీ

చౌటకూర్: జేఎన్టీయూలో మాట్లాడుతున్న జిల్లా ఎక్సైజ్ డిప్యూటీ కమిషనర్ హరికిషన్

సంగారెడ్డి కలెక్టరేట్, జూన్ 26: మాదకద్రవ్యాలను ఏ రూపంలో వినియోగించినా, అక్రమంగా రవాణా చేసినా రెండూ నేరమే అని జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి, సీనియర్ సివిల్ జడ్జి రమేశ్ పేర్కొన్నారు. అంతర్జాతీయ మాదకద్రవ్యాలు, అక్రమ రవాణా వ్యతిరేక దినోత్సవాన్ని జిల్లా న్యాయ సేవాధికార సంస్థ, ఎన్ఎస్ఎస్ విభాగాల సంయుక్త ఆధ్వర్యంలో బుధవారం తారా ప్రభుత్వ కళాశాలలో ఘనంగా నిర్వహించారు. అలాగే జిల్లాలోని అన్ని మండల కేంద్రాల్లో మాదక ద్రవ్యాలపై అవగాహన ర్యాలీలు నిర్వహించారు. మత్తుకు దూరంగా ఉండాలని, అప్పుడే ఆర్థికంగా ఇబ్బందుల నుంచి బయటపడవచ్చన్నారు. యువత మాదక ద్రవ్యాలకు దూరంగా ఉండి ఆరోగ్యాన్ని కాపాడుకోవాలని సూచించారు.

జిన్నారం: ర్యాలీలో సీఐ సుధీర్‌కుమార్, ఎస్ఐ విజయ్‌రావు, గిరిజన గురుకుల పాఠశాల ప్రిన్సిపాల్ మధుసూదన్‌రెడ్డి

బొల్లారం: విద్యార్థులు, యువకులతో ర్యాలీ నిర్వహిస్తున్న సీఐ గంగాధర్

గుమ్మడిదల: బొంతపల్లిలో విద్యార్థులతో ర్యాలీ నిర్వహిస్తున్న సీఐ సుధీర్‌కుమార్, ఎస్సై మహేశ్వర్‌రెడ్డి

సమాచారం ఇవ్వని ఆర్డీవోపై చర్యలు తీసుకోవాలి

కోహీర్, జూన్ 26: ప్రభుత్వ కార్యక్రమాలకు సంబంధించి జహీరాబాద్ ఆర్డీవో రాజు తనకు ఎలాంటి సమాచారం ఇవ్వడంలేదని ఉమ్మడి మెదక్ జిల్లా డీసీఎంఎస్ చైర్మన్ మల్కాపురం శివకుమార్ ఆరోపించారు. బుధవారం జహీరాబాద్ ఆర్డీవో రాజుపై రాష్ట్ర పరిపాలన ముఖ్య కార్యదర్శి శాంతికుమారికి ఫిర్యాదు చేశారు. తాను ఝరాసంగం మండలంలోని ఏడాకులపల్లి పీఏసీఎస్ చైర్మన్‌గా విజయం సాధించి ఉమ్మడి మెదక్ జిల్లా డీసీఎంఎస్ చైర్మన్‌గా బాధ్యతలు చేపట్టానని తన లేఖ ద్వారా వివరించారు. కానీ, జహీరాబాద్ ఆర్డీవో మాత్రం తనను నిర్లక్ష్యం చేస్తున్నారన్నారని ఆరోపించారు. బుధవారం నిమ్జ్ రైతులకు చెక్కులను పంపిణీ చేసేందుకు రాష్ట్ర వైద్య, ఆరోగ్య శాఖ మంత్రి దామోదర రాజనర్సింహ ఝరాసంగం వచ్చినా తనకు ఎలాంటి సమాచారం ఇవ్వలేదని ఆవేదన వ్యక్తం చేశారు. ఝరాసంగం తన సొంత మండలం అని, సమావేశానికి ఆహ్వానించకపోవడంతో ప్రజల గొంతు వినిపించలేక పోయానన్నారు. ప్రభుత్వ పథకాలకు ఆహ్వానించడంలో తనను నిర్లక్ష్యం చేసిన ఆర్డీవో రాజుపై వెంటనే చర్యలు తీసుకోవాలని లేఖ ద్వారా పేర్కొన్నారు.

చట్టాలపై అవగాహన తప్పనిసరి

హత్నూర, జూన్ 26: మండల కేంద్రమైన హత్నూర ప్రభుత్వ బాలికల పాఠశాలలో బుధవారం ఎస్ఐ సుభాష్ చట్టాలపై అవగాహన కల్పించారు. బేటీ బచావో బేటీ పడావో కార్యక్రమంలో భాగంగా విద్యార్థినులకు పలు అంశాలపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఎస్ఐ మాట్లాడుతూ మహిళలు, బాలికల రక్షణకోసం అనేక చట్టాలు ఉన్నాయని, వాటిపై ప్రతిఒక్కరికీ అవగాహన ఉండాలన్నారు. సమాజంలో జరుగుతున్న అరాచకాలను అరికట్టేందుకు ప్రతిఒక్కరూ కృషి చేయాలన్నారు. బాలికలకు అన్నిరంగాల్లో సమాన హక్కులు కల్పించి వారికి అండగా నిలవాలన్నారు. బాల్యవివాహాలను అడ్డుకోవాలని సూచించారు. ప్రభుత్వం షీటీంలను ఏర్పాటుచేసి మహిళల భద్రతకు ప్రత్యేక కృషి చేస్తున్నదన్నారు. కార్యక్రమంలో ఏఎస్ఐ దుర్గయ్య పాల్గొన్నారు.

శిక్షణ తరగతులను జయప్రదం చేయాలి

చౌటకూర్, జూన్ 26: కుల వివక్ష వ్యతిరేక పోరాట సంఘం(కేవీపీఎస్) జిల్లా ఉద్యమ చైతన్య శిక్షణ తరగతులను జయప్రదం చేయాలని ఆ సంఘం జిల్లా కార్యదర్శి అశోక్ కోరారు. జూలై 6, 7 తేదీల్లో గ్రామ, మండల ముఖ్య కార్యకర్తలకు శిక్షణ తరగతులు నిర్వహిస్తున్నామని తెలిపారు. ఈమేరకు బుధవారం మండల పరిధిలోని లింగంపల్లిలో కరపత్రం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ శిక్షణ తరగతుల్లో పాల్గొనే కార్యకర్తలకు చట్టాలపై అవగాహన ఉండాలన్నారు. రాజ్యాంగ పరిరక్షణకు, రిజర్వేషన్ల అమలు కోసం పోరాటాలు చేస్తామని పేర్కొన్నారు. ప్రభుత్వం వెంటనే ఎస్సీ కార్పొరేషన్ బకాయ రుణాలను అందజేయాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో కేవీపీఎస్ జిల్లా ఉపాధ్యక్షుడు రాజు, జిల్లా కమిటీ సభ్యులు గంగారం తదితరులు పాల్గొన్నారు.

నేడు మండల సమావేశం

కల్హేర్, జూన్ 26: మండల సాధారణ సర్వసభ్య సమావేశం గురువారం ఉదయం 11గంటలకు మండల ప్రజా పరిషత్ సమావేశ మందిరంలో ఎంపీపీ గుర్రపు సుశీల అధ్యక్షతన నిర్వహిస్తున్నామని ఎంపీడీవో శ్రీనివాస్ బుధవారం తెలిపారు. సమావేశానికి గౌరవ సభ్యులు, మండల స్థాయి అధికారులు తప్పనిసరిగా హాజరు కావాలని కోరారు.

వీల్ చైర్లు అందజేత

కోహీర్, జూన్ 26: కోహీర్ పట్టణంలోని నంబర్-4 ఎంపీటీసీ అనిత భర్త, ఆదరణ స్వచ్ఛంద సంస్థ అధ్యక్షుడు సంపత్‌కుమార్ దివ్యాంగులకు అండగా నిలిచారు. కోహీర్ పట్టణంలోని సంజీవ్‌నగర్ కాలనీ